క్లుప్తంగా

108లో మహిళ ప్రసవం



ఆత్మకూరు : పురుటినొప్పులతో బాధపడుతున్న మహిళ 108 వాహనంలో సుఖప్రసవం అయ్యింది. వివరాలిలా ఉన్నాయి. శాయంపేట మండల కేంద్రానికి చెందిన చిల్ల నాగాంజలికి ఆదివారం ఉదయం పురిటినొప్పులు వచ్చాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆత్మకూరు 108కి సమాచారం అందించారు. ఆస్పత్రికి తీసుకెళ్తుండగా నొప్పులు ఎక్కువగా అయ్యాయి. దీంతో ఈఎంటీ ఎం.రమేష్, పైలట్ ఎం.ప్రకాశ్ చాకచక్యంగా వ్యవహరించి అంబులెన్స్‌లోనే ప్రసవం చేశారు. నాగాంజలి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సిబ్బంది రమేష్, ప్రకాశ్‌ను పలువురు అభినందించారు.

యువతి అదృశ్యం



దామెర : మండలంలోని ఊరుగొండ గ్రామానికి చెందిన నల్ల శృతి అదృశ్యమైంది. ఎస్సై అశోక్ తెలిపిన వివరాలు ప్రకారం.. మండలంలోని ఊరుగొండ గ్రామానికి చెందిన నల్ల కుమారస్వామి కూతురు శ్రుతి నర్సింగ్ చదువుతోంది. శనివారం మధ్యాహ్నం నుంచి ఇంటి వద్ద కనిపించకపోవడంతో ఆదివారం శృతి తల్లిదండ్రుల స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. శ్రుతి 4.5 అడుగుల ఎత్తు, చామనచాయ రంగులో ఉంటుందని, ఆచూకి తెలిసిన వారు 8712685228, 8712685020 ఫోన్ నంబర్లకు సంప్రదించగలరని తెలిపారు.

ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా ప్రభాకర్



ప్రభాకర్ కుమార్

కమలాపూర్ : ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షుడిగా మిట్టపల్లి ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాజీ అధ్యక్షుడు రాజు అధ్యక్షతన మండల కేంద్రంలో ఆదివారం ప్రెస్‌క్లబ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పులికంటి రాజేందర్, గౌరవ సలహాదారుడిగా ఎంబాడి రవీందర్, ప్రధానకార్యదర్శిగా వెల్డి కుమార్, ఉపాధ్యక్షుడిగా గట్టు రఘుగౌడ్, కోశాధికారిగా జన్ను వేణుగోపాల్, కార్యదర్శిగా పిల్లల రాజు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా బండారి రాజు, పులికంటి రాజేందర్, వేల్పుల చిరంజీవి, కూనూరి రంజిత్, ప్రభాకర్, సురేష్, చంద్రసేనాచారి, పవన్‌కల్యాణ్ ఎన్నికయ్యారు.

నాగుర్ల జన్మదినం



ఆత్మకూరు : మండలంలోని గుడెప్పాడ్‌లో ఆదివారం బీఆర్‌ఎస్ నాయకుడు నాగుర్ల వెంకటేశ్వర్‌రావు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి.బాబుమియా, తోట గణపతి, వంగేటి ప్రభాకర్, బూస ఐలయ్య, రవికుమార్, లక్ష్మణ్, రమేష్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం



చెన్నారావుపేట : ఉద్యమకారుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈనెల 12న హైదరాబాద్‌లో మహాసభ నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లాడి వీరారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమకారులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్, పోతు జ్యోతిరెడ్డి ఆదేశాల మేరకు తలపెట్టిన మహాసభకు ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఎంఎస్పీకి చట్టపరమైన భరోసా కల్పించాలి

నర్సంపేట : రైతుల ఆత్మహత్యల నివారణ కోసం అన్ని రకాల పంటలకు మద్దతు ధర (ఎంఎస్పీ) కల్పించేలా చట్టపరమైన భరోసా ఇవ్వక తప్పదని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు. పట్టణంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పి.కృష్ణారెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన జిల్లా విస్తృత సమావేశంలో శోభన్ మాట్లాడారు. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతుండడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులను విస్మరిస్తోందని విమర్శించారు.

చదువులతల్లి సావిత్రీబాయి



ఎల్కతుర్తి : పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



శాయంపేట : పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



ఆత్మకూరు : నివాళులర్పిస్తున్న నాయకులు

ఎల్కతుర్తి : మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయిపూలే 127వ వర్ధంతిని ఆదివారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం ఎదుట నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. సావిత్రిబాయి మహిళా ఉపాధ్యాయురాలుగా అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు ఏదులపురం తిరుపతి, మాడుగుల ఎజ్రా, ఎల్తూరి ప్రేమ్‌రాజు, కొమ్మల రవీందర్, అప్పని భిక్షపతి, మాడుగుల బాబు తదితరులు పాల్గొన్నారు.

శాయంపేటలో..

శాయంపేట : మండలంలోని పత్తిపాకలో అంబేడ్కర్ విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం సావిత్రిబాయిపూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి జిల్లా అధ్యక్షుడు నాగుల పవన్‌కల్యాణ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారతీయ మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే అన్నారు. సావిత్రిబాయిపూలే జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని మహిళలు ముందుకు నడవాలని సూచించారు. సంఘం ఉపాధ్యక్షుడు సురేష్, నాయకులు కొంగరి రాజశేఖర్, పరుమాండ్ల ప్రమోద్, సాయితిలక్, తరుణ్ పాల్గొన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు : మండల కేంద్రంలో ఆదివారం అంబేడ్కర్ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యావంతుల వేదిక నాయకులు పెరుమాండ్ల శ్రీనివాస్, గొల్లపల్లి రాజ్‌కుమార్, పాగాకుల సంతోష్‌గౌడ్, కొమ్ము అనిల్, తనుగుల సాంబయ్య, జన్నారపు రవీందర్, మొగిళి, సూర్యమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సహజం



బదిలీపై వెళ్లిన సీఐ సంజీవ్ దంపతులను సన్మానిస్తున్న నాయకులు

కమలాపూర్ : ఉద్యోగికి బదిలీ సహజమని పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేసి కేయూ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లిన బొలుమల్ల సంజీవ్ అన్నారు. ఆయన బదిలీ సందర్భంగా మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా సన్మానించారు. సుమారు 22 నెలల పాటు పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా మండలానికి ఆయన చేసిన సేవలను, శాంతిభద్రతల పరిరక్షణలో చూపిన చొరవను, ప్రజల నుంచి పొందిన మన్ననలను పలపలువురు కొనియాడారు. సంజీవ్ స్థానంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇన్‌స్పెక్టర్ మంచి పేరుతెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం బదిలీపై వెళ్లిన సంజీవ్ దంపతులతో పాటు నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన హరికృష్ణకు పలువురు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు సంపత్‌రావు, మాజీ సర్పంచ్ కట్కూరి విజయతిరుపతిరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పెండ్యాల రవీందర్‌రెడ్డి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు బండి కళాధర్, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

నియామకం

చెన్నారావుపేట : జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా కార్యదర్శిగా మండలంలోని జల్లి గ్రామానికి చెందిన సంగెం రమేశ్ నియమితులయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రమేశ్‌కు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ల భద్రయ్య నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేశ్ మండల కేంద్రంలో మీడియాతో ఆదివారం మాట్లాడారు. మానవ హక్కుల పరిరక్షణకు పాటుపడతానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడికి, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పరామర్శ, ఆర్థికసాయం



దుగ్గొండి : మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన హన్మకొండ రఘు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి రూ.20 వేల సాయం అందజేశారు. అలాగే నాచినపల్లిలో వేముల కొంరయ్య చనిపోగా అతడి కుమారుడు రవీందర్‌రెడ్డిని, ఈర్ల మోహన్‌రాజ్ మృతి చెందగా ఆయన తండ్రి రాజయ్యను, జంగ మల్లమ్మ మృతి చెందగా ఆమె కుమారుడు బాల్‌రెడ్డిని, అండ్ర కమలమ్మ మృతి చెందగా ఆమె కూతురు నాగెల్లి అరుణను, మసిక సాంబయ్య మృతి చెందగా ఆయన కుమారుడు రాజును, కటకం నర్సింహరాములు మృతి చెందగా ఆయన కుమారుడు కటకం సతీష్‌ను, నల్ల రాంరెడ్డి మృతి చెందగా ఆయన భార్య విజయను పరామర్శించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుకినె రాజేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్ ఓడేటి తిరుపతిరెడ్డి, నాయకులు జంగా రాజిరెడ్డి, తుమ్మలపెల్లి మహేందర్, ముత్యాల స్వామి పాల్గొన్నారు.

విరబూసిన మోదుగపూలు



మోదుగ చెట్లు గ్రామాల్లోని బీడు భూముల్లో, వ్యవసాయ బావులవద్ద ఎక్కువగా కనిపిస్తుంటాయి. సాధారణంగా మిగతా చెట్లన్ని ఆకులు కలిగి ఉండి వాటితో పాటు పువ్వులు పూస్తుంటాయి. కానీ ఈ చెట్లు వాటికి భిన్నంగా ఆకులు రాలిపోయి చెట్టంతా పూవ్వులతో నిండిపోయి కనువిందు చేస్తున్నాయి. ఫిబ్రవరి చివరివారం నుంచి మొదలుకొని మార్చినెల చివరి వారం వరకు విరివిగా పూస్తాయి. ఇవి ప్రధానరహదారుల వెంట ఉండడంతో చూపరులకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఈ చెట్టు ఉండగా ఎర్రని పూలపై తేనెటీగలు గుంపులుగా వాలి మకరందాన్ని సేవిస్తున్నాయి.

–ఎల్కతుర్తి

బాధితులకు అండగా ఉంటాం



పర్వతగిరి : మండలంలోని చెరువుకొమ్ముతండాలో శనివారం జరిగిన అగ్నిప్రమాదంలో పూరిళ్లు దగ్ధమై నష్టపోయిన బాధితులకు అండగా ఉంటామని ఎంపీపీ కమల పంతులు, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్, మాజీ సర్పంచ్ దేశీరాం భరోసా ఇచ్చారు. సంఘటన స్థలాన్ని ఆదివారం వారు సందర్శించి మాట్లాడారు. అనంతరం బాధితులకు ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున ఎంపీపీ, బట్టలు జిల్లా కోఆప్షన్ సభ్యుడు, బియ్యం, నిత్యావసర సరుకులు మాజీ ఉపసర్పంచ్ బాలాజీ అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కుమార్, నాయకులు భిక్షపతి పాల్గొన్నారు.

గట్టుమల్లన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు



ఆలయంలో మల్లన్న పట్నాలు వేస్తున్న భక్తులు

వేలేరు : మండలంలోని గట్టుమల్లికార్జునస్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. సెలవు రోజు కావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. భక్తులు మొదటగా కోనేరులో స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, ఒడిబియ్యం, బోనాలు, పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. దీంతో పండుగ వాతావరణం నెలకొంది.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

శాయంపేట : మండలంలోని పత్తిపాక గ్రామంలోని రవీంద్రభారతి విద్యానికేతన్ పాఠశాలలో 2004–05లో పదోతరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్ననాటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. విద్యాబుద్ధులు బోధించిన ఉపాధ్యాయులు నకిరబోయిర కుమారస్వామి, మల్లయ్య, లక్ష్మిప్రసాద్, సత్యం, శ్రీనివాస్, నిరంజన్, భిక్షపతి, నవీన్‌ను పూలమాల వేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు చైతన్య, రమ్య, సుజాత, శ్రీలత, కృష్ణవేణి, రమ్యశ్రీ, అరుణ, సరిత, ప్రియాంక్, శ్రీకాంత్, రాజేష్, ధర్మారెడ్డి, మహేష్, రాజేందర్, మధుకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పుస్తెలతాడు అపహరణ

వరంగల్ క్రైం: హనుమకొండ బస్టాండ్‌లో ఆదివారం రాత్రి మహిళ మెడలోంచి పుస్తెల తాడును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు హనుమకొండ ఇన్‌స్పెక్టర్ సతీష్ తెలిపారు. కరీంనగర్‌కు చెందిన స్వప్న.. కరీంనగర్ బస్సుల కోసం బస్టాండ్‌లో ఉన్న సమయంలో ఆమె మెడలో ఉన్న సుమారు రూ.90 వేల విలువగల పుస్తెల తాడును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు.

ఆర్థికసాయం

నర్సంపేట రూరల్ : మండలంలోని గురిజాల గ్రామానికి చెందిన అన్న శివ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి అతడి స్నేహితులు అల్లి రాజ్‌కుమార్, తదితరులు ఆదివారం రూ.65 వేల 900 నగదు సాయం అందజేశారు. తొలుత శివ చిత్రపటానికి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

సమష్టి కృషితోనే సంఘం పురోగతి

నర్సంపేట : సమష్టి కృషితోనే పురుషుల పొదుపు సంఘం సమితి అభివృద్ధి చెందుతుందని అధ్యక్షుడు మహ్మద్ సాదిక్ పాషా తెలిపారు. పట్టణంలోని 19వ వార్డులో అధ్యక్షుడు కక్కెర్ల రమేశ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన 12వ వార్షిక మహాసభలో ఆయన మాట్లాడారు. సంఘం ఆవిర్భావం నుంచి ప్రణాళిక, సమన్వయంతో సంఘాన్ని ముందుకు నడిపిస్తున్నట్లు తెలిపారు. సభ్యులు ఐదుగురు బృందం సభ్యులుగా ఉన్న అప్పు తీసుకుంటున్న సభ్యుడికి ఎలాంటి ఆస్తులు తాకట్టు లేకుండా కేవలం నలుగురి జమానాతుతో అప్పు ఇస్తున్నట్లు తెలిపారు. సభ్యులంతా సకాలంలో అప్పు, పొదుపు చెల్లించాలని సూచించారు. సభ్యులకు ఆర్థికతోడ్పాటు, సంక్షేమానికి సంఘం పాటుపడుతుందని చెప్పారు. తొలుత పొదుపు సంఘాల అభివృద్ధి రూపకర్తల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమితి ఉపాధ్యక్షుడు ఎ.రమేశ్, ఇతర సంఘాల అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్, చలకంటి తదితరులు పాల్గొన్నారు.

మూడోకన్ను మాయం



నడికూడ : దొంగలను పట్టించే సీసీ కెమెరాలనే దొంగిలించారు గుర్తు తెలియని వ్యక్తులు. ఈ సంఘటన మండల కేంద్రంలో ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండల కేంద్రానికి చెందిన ఎన్ఆర్ఐ బుడెమే రామ్‌సంతోష్ (లండన్ బాబు) తన స్వంత ఖర్చుతో 30 సీసీ కెమెరాలు అందించారు. వాటిని మండల కేంద్రంలో వివిధ అమర్చగా గత రెండు సంవత్సరాల నుంచి కనెక్షన్ ఇవ్వకుండా అలంకారప్రాయంగా ఉంచారు. అయితే ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన రెండు సీసీ కెమెరాలతో పాటు పోచమ్మగుడి వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు తెలిసింది.

పార్టీ వీడినవారితో నష్టం లేదు : ధర్మారెడ్డి



పరకాల : మాట్లాడుతున్న చల్లా ధర్మారెడ్డి



ఐనవోలు : మాట్లాడుతున్న అరూరి రమేష్

పరకాల: స్వార్థరాజకీయాల కోసం పార్టీలు మారిన వారితో బీఆర్‌ఎస్‌కు ఏలాంటి నష్టం లేదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తప్పదని విమర్శించారు. పట్టణంలోని పద్మశాలి భవనంలో ఆదివారం బీఆర్‌ఎస్ పరకాల మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. పార్టీలు మారేవారు భవిష్యత్‌లో ఏందుకు బీఆర్‌ఎస్‌ను వీడామా అని బాధపడే బాధపడుతారని, ఆ రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులను రద్దు చేసి ప్రజలను ఇబ్బందులను పెడుతున్నారని ఆరోపించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అధిక స్థానాలు గెలుపొందే విధంగా బీఆర్‌ఎస్ కార్యకర్తలు పనిచేయాలని కోరారు. జెడ్పీటీసీ మొగిళి, మున్సిపల్ వైస్ చైర్మన్ విజయ్‌పాల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ భిక్షపతి, ప్రకాశ్‌రావు, మాదారం పీఎసీఎస్ చైర్మన్ లింగమూర్తి, పరకాల పీఎసీఎస్ మాజీ చైర్మన్ బొజ్జం రమేష్, బీఆర్‌ఎస్ నాయకులు టి.సురేందర్‌రావు, సాంబరెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్తలను కాపాడుకుంటాం

ఐనవోలు : పార్టీ కోసం కష్టపడ్డా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని బీఆర్‌ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మండలస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కార్యకర్తలు ఎవరు అధైర్యపడొద్దని, అందరి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసినా కొంతమంది వెన్నుపోటుదారుల వలన ఓడిపోయామని గుర్తుచేశారు. రానున్న పార్లమెంట్, స్థానికసంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. జెడ్పీవైస్ చైర్మన్ శ్రీరాములు, కోఆప్షన్ సభ్యుడు ఉస్మాన్ అలీ, వైస్ ఎంపీపీ తంపుల మోహన్, కోఆప్షన్ సభ్యుడు గుంశావలీ, నాయకులు మజ్జిగ జైపాల్, రాజు, సోమేశ్వర్‌రావు, కోమలత, రాఘవులు, నరేష్, సతీష్, విక్రమ్, లక్ష్మణ్, భాస్కర్, శ్రీను, భిక్షపతి పాల్గొన్నారు.

కేంద్రంలో మళ్లీ బీజేపీదే అధికారం

- రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విజయ్‌చందర్‌రెడ్డి



జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆత్మకూరు : కేంద్రంలో అధికారం చేపట్టబోయేది మళ్లీ బీజేపీనే అని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుడెప్పాడ్‌లో ఆదివారం పార్టీజెండా ఆవిష్కరించి సీనియర్ కార్యకర్తలను సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 17 ఎంపీ స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. మండల ఇన్‌చార్జ్ గురుప్రసాద్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తీగల భరత్‌గౌడ్, మండల అధ్యక్షుడు రాజు, మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్‌రెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం, బీజేపీ ప్రధానకార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్‌రెడ్డి, కార్యదర్శి బయ్య పైడి, కిసాన్ మోర్చా కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ టింగిలికారి సత్యనారాయణ, ఎంపీటీసీ బయ్య రమరాజు, ఆర్‌టీఐ కన్వీనర్ శ్రావణ్‌కుమార్, జిట్టి మధు, శ్రవణ్ పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు, ఆర్టీసీ కార్మికులు

పరకాల : తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు 21శాతం ఫిట్‌మెంట్‌తో పాటు పీఆర్సీ పెంచడంపై హర్షిస్తూ పరకాల ఆర్టీసీ డిపో ఎదుట ఆర్టీసీ ఉద్యోగులు, కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి చిత్రపటాలకు ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి మాట్లాడారు. ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కార్ అమలు చేస్తోందన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు ఫిట్‌మెంట్, పీఆర్సీ ప్రకటించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నడికుడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్, చేనేత వెల్ఫేర్‌సెల్ జిల్లా చైర్మన్ దాసరి భిక్షపతి, రాయపర్తి ఎంపీటీసీ మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ రాంమూర్తి, నాయకులు రాజు, రమేష్, నాగరాజు, చంద్రమౌళి, గోనాథ్, శంకర్, వసంత, సుమన్, రాజిరెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

చలివాగులో చేపలు పట్టేందుకు అనుమతిలేదు

- మత్స్య సొసైటీ చైర్మన్ రాజమౌళి



సమావేశంలో మాట్లాడుతున్న రాజమౌళి

శాయంపేట : చలివాగు ప్రాజెక్టులో మత్స్య కార్మికులు చేపలు పట్టేందుకు అనుమతి లేదని, ఎవరైనా వలలు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పెద్ద కోడెపాక మత్స్యసొసైటీ చైర్మన్ రాజమౌళి హెచ్చరించారు. మండలంలోని జోగంపల్లి శివారు చలివాగు ప్రాజెక్టు తూము వద్ద మత్స్య సొసైటీ సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ.. చలివాగు ప్రాజెక్టులో వచ్చే మత్స్యశాఖ నుంచి ప్రభుత్వం 10లక్షల 50వేల ఉచిత చేప పిల్లలు విడుదల చేసిందన్నారు. సొసైటీ నుంచి కూడా చేపపిల్లలను కొనుగోలు చేసి ప్రాజెక్టులో విడుదల చేస్తామని అన్నారు. చేపపిల్లలు ఎదిగాక మరల సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి సభ్యుల ఆమోదం మేరకు ప్రభుత్వం నుంచి ఫిషింగ్‌ఆర్డర్ తీసుకొని చేపలు పట్టనున్నట్లు తెలిపారు. మత్స్య కార్మికులు ప్రాజెక్టులో దిగి చేపలు పట్టవద్దని, డైరెక్టర్లు 13గ్రామాల సభ్యుల ఆమోదంతో ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు ఐరబోయిన రాజు, కార్యదర్శి మోరే నరేష్, డైరెక్టర్లు పల్లెబోయిన సురేష్, కుక్కల తిరుపతి, ఆనంద్, ఐరబోయిన తిరుపతి, అన్నబోయిన శంకర్ పాల్గొన్నారు.